క్లుప్తంగా

గ్రామాల్లో వైద్య శిబిరాలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సాక్షి ఎఫెక్ట్..

చర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లి, లక్ష్మీకాలనీ, లింగాపురం, లెనిన్‌కాలనీ గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మండలంలో తగ్గినట్లే తగ్గి వైరల్ ఫీవర్స్ ఎక్కువ కావడంతో మంగళవారం సాక్షిలో ప్రచురితమైన 'మళ్లీ విషజ్వరాల విజృంభణ' కథనానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారికి కొయ్యూరు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి శ్రీధర్ చికిత్సలు అందించారు. వైద్య సిబ్బంది హనుమంతు, రాంప్రసాద్, రామకృష్ణ, నరసింహారావు, శిరీష, జోగమ్మ, స్వరాజ్యలక్ష్మి, స్వరూపారాణి, అనసూర్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట మెరుపు కాలనీకి చెందిన పాట్నేళ్ల పోలయ్యకు చెందిన పూరిల్లు పూర్తిగా కాలిపోవడంతో జనసేన పార్టీ నాయకులు డేగల రామచంద్రరావు గురువారం బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సహాయాన్ని అందించినట్లు రామచంద్రరావు తెలిపారు. నాయకులు ముయ్యబోయిన ఉమాదేవి, శ్రావణ్, నక్కా సత్తి, మంగదొడ్డి ఆనంద్, సాయి, బుద్దిరెడ్డి రాజేష్, సాయితేజ, మల్లం రామకృష్ణ, క్రాంతికుమార్, నటరాజు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్‌గా దేవయ్యను నియమించాలి

ములకలపల్లి: మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా డాక్టర్ కొండా దేవయ్య పటేల్‌ను నియమించాలని సంఘం మండలాధ్యక్షుడు మేకల పెద్దవెంకన్న, గౌరవాధ్యక్షుడు పువ్వాల మంగపతి, ప్రధాన కార్యదర్శి పుష్పాల చందర్‌రావు కోరారు. ములకలపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. మున్నూరుకాపులను కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అయితా శేషగిరిరావు, బుగ్గారపు సత్యనారాయణ, మిరియాల అవినాశ్, పుష్పాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

విమోచన ఉజ్జీవ సభలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీలో విమోచన ప్రేయర్ మినిస్ట్రిస్ ప్రార్థన మందిరంలో విమోచన ఉజ్జీవ మహాసభలు గురువారం ఘనంగా ప్రారంభమైన్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ సభల్లో మొదటి రోజు ఏపీలోని గుంటూరుకు చెందిన మనో నేత్రాలు మినిస్టరీస్ పాస్టర్ కె.యోహాన్ వ్యాఖ్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో విమోచన ప్రేయర్ మినిస్టరీస్ రెవ. డాక్టర్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అశ్వారావుపేట/ అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ప్రకటించిన సందర్భంగా అశ్వారావుపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద, మండలంలోని తిరుమలకుంట గ్రామంలో పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంఘం మండలాధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షుడు జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్త, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, గుడివాడ కృష్ణ, సాధు నాగేశ్వరరావు, సత్యనారాయణ, వీరేశ్వరరావు, రామలక్ష్మయ్య, కంచర్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చండ్రుగొండ : యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంపై మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యాదవసంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, కేశబోయిన నర్సింహారావు, బుంగా శ్రీనివాసరావు, మచ్చా కుమార్, చంటి పాల్గొన్నారు.

అన్నదానం

మణుగూరు రూరల్ : మండలంలోని సాయినగర్‌లోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు దాతలు పల్నాటి శ్రీనివాసరావు దంపతులను ఆలయకమిటీ సన్మానించింది. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న పాల్గొన్నారు.

ఆహ్లాదం అటకెక్కినట్లే..!

పల్లె ప్రకృతి వనాలపై అంతులేని నిర్లక్ష్యం

- నిర్వహణ లేక పాడవుతున్న వైనం
- కాగితాలకే పరిమితమైన నివేదికలు
- అధికారుల పర్యవేక్షణ అంతంతే...



వెంకటాపురం ప్రకృతివనంలో ఎండిపోయిన మొక్కలు

కరకగూడెం: పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కానీ ఊరు చివరన హడావుడిగా ఏర్పాటు చేసి వదిలేయడంతో.. క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. మండలంలోని కరకగూడెం, కొత్తగూడెం, చిరుమళ్ల, తాటిగూడెం గ్రామ పంచాయతీల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయగా.. 16 గ్రామపంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటి వరకు ఒకటి, రెండు మినహా అన్ని ప్రకృతి వనాల్లో ఆహ్లాదం కరువైంది. మెజార్టీ గ్రామాల్లో స్థలాల లభ్యత లేక ఊరికి దూరంగా అటవీ ప్రాంతంలో ఏర్పాటుచేశారు. ఉపాధి హామీ నిధుల కింద ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ.45 లక్షల నిధులు వెచ్చించినా పకడ్బందీగా పనులు చేపట్టక.. పర్యవేక్షణ లేక ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

నామ్ కే వాస్తేగా నిర్వహణ

పల్లెప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు, అధికారులు చూపే నివేదికలకు ఎలాంటి పొంతన లేదని తెలుస్తోంది. నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కనిపించకుండానే పోతున్నాయి. కొన్నిచోట్ల పల్లె ప్రకృతి వనాలకు చుట్టు కంచెలు ఏర్పాటు చేయడంతో పశువులు, గొర్రెల సంచారం పెరిగింది. వేసవి సమీపించినా కొన్ని పంచాయతీల్లో వారాల తరబడి మొక్కలకు నీరందించక ఎండిపోతున్నాయి. పల్లె ప్రకృతి వనాల చుట్టు పెద్దగా మొక్కలను నాటి మధ్య మధ్యలో పూల మొక్కలు, ఔషధ మొక్కలను నాటడమే కాక చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటుచేయాల్సి ఉన్నా అలా జరగలేదు.

వనాల ముఖం చూడని గ్రామస్తులు

పట్టణాల మాదిరిగానే గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రజలు మాత్రం పల్లె ప్రకృతి వనాల ముఖం చూసిన దాఖలాలే లేవు. ఏదో అధికారుల ఒత్తిళ్లతో పనులు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్‌లు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ ఇబ్బందులతో నామ్ కే వాస్తేగా పనులు చేపట్టారు. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో అటవీ ప్రాంతంలోనే పకృతి వనాలను ఏర్పాటు చేసి మమ అనిపించారు. ప్రతీ పంచాయతీకి ట్రాక్టర్, నీటి ట్యాంకర్‌ను అందించినా రోజుల తరబడి నీరు సరఫరా చేయకపోవడంతో మొక్కలు వాడుముఖం పడుతున్నాయి.

వినియోగంలోకి తెస్తే ఉపయోగాలు..

ప్రకృతి వనాలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రకృతి ప్రేమికులు చెబుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. అలాగే, స్థలం అందుబాటులో ఉన్న చోట వాకింగ్ ట్రాక్‌లు కూడా ఏర్పాటుచేస్తే స్థానికులు సద్వినియోగం చేసుకునే అవకాశముంది. ఇకనైనా ప్రత్యేకాధికారులు ఈ దిశగా దృష్టి సారించాల్సిన అవసరముంది.



పడిపోయిన కంచె



పక్కకు ఒరిగిన బోర్డు

వినియోగంలోకి తీసుకురావాలి



పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలను తొలగించి పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలి. గతంలో రూ.లక్షలు పెట్టి వనాలు ఏర్పాటు చేసినా ప్రజలకు ఉపయోగపడడం లేదు. ఇప్పటికైనా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

– చందా భిక్షపతి, వెంకటాపురం

పట్టించుకునే వారే లేరు..



గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో గ్రామస్తులకు ఆహ్లాదం అందనంత దూరంలో ఉంది. వేసవిని దృష్టిలో ఉంచుకుని వనాలను రక్షించాలి. నాటిన మొక్కల రక్షణ కోసం కంచెలు ఏర్పాటుచేయాలి.

– జిగట శాంత, మొగిలితోగు

నిర్వహణ లోపాలు ఉంటే చర్యలు



ప్రకృతి వనాల బాధ్యత గ్రామ పంచాయతీలదే. సక్రమంగా పర్యవేక్షించాలని కార్యదర్శులను ఆదేశించాం. అలా జరగకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. వేసవి నేపథ్యాన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాం.

– కుమార్, ఎంపీఓ, కరకగూడెం

సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేత



దరఖాస్తులు అందజేస్తున్న జారే

దమ్మపేట: ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన దరఖాస్తులను, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, హైదారాబాద్‌లోని సచివాలయంలో గురువారం అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యేను కలవగా, 50 మంది నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆ దరఖాస్తులను ఎమ్మెల్యే స్వయంగా సచివాలయంలోని సీఎంఆర్ఎఫ్ విభాగమునకు వెళ్లి సంబంధిత అధికారికి దరఖాస్తులను స్వయంగా అందజేశారు.

ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

దుమ్ముగూడెం : మండలంలోని బండిరేవు గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వారు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

మణుగూరు రూరల్: రేపు(శనివారం) జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మణుగూరు కోర్ట్ ఆవరణలో మండల లీగల్ ఎయిడ్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లీగల్ ఎయిడ్ సెల్ వారు నిర్వహించే లోక్ అదాలత్‌లలో కేసులను శాంతియుత వాతావరణంలో పెద్దల సమక్షంలో సమావేశమై రాజీ కుదుర్చుకోవాలన్నారు. మెగా లోక్ అదాలత్‌పై మండల లీగల్ సెల్, పోలీస్ వారు ప్రజల్లో ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, న్యాయవాదులు చిర్ర రవి, సర్వేశ్వరరావు, సావిత్రి, పద్మావతి, రామ్మోహన్‌రావు, శైలజ, సంధ్య, లావణ్య, వాసవి, పోశం భాస్కర్, రాము, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన లోక్ అదాలత్

దమ్మపేట: మండల కేంద్రం దమ్మపేట గ్రామంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో, జడ్జి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. గురువారం దమ్మపేట కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో సివిల్, క్రిమినల్ కేసులు కలిపి మొత్తంగా 175 కేసులు పరిష్కరించబడ్డాయి. న్యాయవాదులు గొంది మురళి, సంధ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వితరణ



వస్తువులు అందజేస్తున్న సభ్యులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని కూనవరం రోడ్‌లో గల మానవసేవ వృద్ధాశ్రమానికి హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ వారు రూ. విలువ చేసే నిత్యావసర వస్తువులు, పండ్లు అందజేశారు. గురువారం వారు ఆశ్రమాన్ని సందర్శించి వస్తువులు, నిర్వాహకురాలు సరోజినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, మల్లారెడ్డి సత్యనారాయణ, కొల్లు నాగేశ్వరరావు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆదివాసీలకు దుస్తులు..



దుస్తులతో ఆదివాసీలు

బూర్గంపాడు: మండల పరిధిలోని బట్టిగూడెం, ఉర్లదోసపాడు, నకిరిపేట గ్రామాలలోని ఆదివాసీ కుటుంబాలకు గూంజ్ సంస్థ సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం దుస్తులు పంపిణీ చేశారు. సేవా సంస్థ డైరెక్టర్ కృష్ణారావు, గూంజ్ సంస్థ ప్రతినిధులు తిరుపతిరావు, పరివర్తన సేవా సమితి అధ్యక్షులు కామిరెడ్డి నాగిరెడ్డి, సేవా సంస్థ కో ఆర్డినేటర్లు సురేష్, హరిబాబు, పద్దం రాజు, రమేష్, చందు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: భద్రాచలంలో ప్రభుత్వ న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ మొదటి వారంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా సంబంధించిన కరపత్రాలను గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఐటీడీఏ ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, సుధారాణి, దుర్గ, మంజుల, రాధ తదితరులు పాల్గొన్నారు.

కారల్ మార్క్స్‌కు నివాళి

చండ్రుగొండ : మండలకేంద్రం చండ్రుగొండలోని సీపీఎం కార్యాలయంలో గురువారం కారల్‌మార్క్స్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నాయకులు పెద్దిని వేణు, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, రాజా, అబ్దుల్ రహమాన్, సీహెచ్ రాజా, కాంతారావు పాల్గొన్నారు.

ఫైనల్స్‌కు చేరిన క్రికెట్ టోర్నీ

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదనంలో పాదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ మూడో అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ దశకు చేరుకుంది. గురువారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌ల్లో చిరంజీవి లెవెన్ చర్ల జట్టు, గోదావరి లెవెన్ భద్రాచలం జట్లు ఫైనల్స్‌కి చేరాయి. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సీఐ సంజీవరావు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందజేశారు. శుక్రవారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో చిరంజీవి లెవెన్ చర్ల, గోదావరి లెవెన్ భద్రాచలం జట్లు తలపడనున్నాయి. వరుణ్, శ్రీను, నరేష్, షేక్ అలీమ్, మణికంఠ, ప్రేమసాయి పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

చండ్రుగొండ : మండలకేంద్రం చండ్రుగొండలోని జాతీయ రహదారిపై ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. నాయకులు వేణు, రాయి రాజా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కిడ్నీ దినోత్సవం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి ఆర్ఎంవో డా.రాజశేఖర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం డయాలసిస్ కేంద్రంలో రోగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. నెఫ్రాలజీ స్పెషలిస్ట్ గీతాపావని, డయాలసిస్ కేంద్రం మేనేజర్ వాగే అనూష, టెక్నీషియన్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేటలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. డీటీడీసీ సెంట్రల్ మేనేజర్ సలోమి రాణి, డయాలసిస్ సిబ్బంది సంధ్య, సువర్ణ, టెక్నిషన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ శిక్షణా తరగతులు



శిక్షణా తరగతుల్లో నాయకులు

మణుగూరు టౌన్: ఏఐటీయూసీ శిక్షణా తరగతులు గురువారం పీవీకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు జాతీయ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్ల్‌మార్క్స్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం కార్మికులకు వేజ్‌బోర్డ్, క్యాడర్ స్కీం, జాతీయ సంఘాల పాత్ర, కార్మిక వర్గంలో ట్రేడ్ యూనియన్ల ఆవశ్యకత, ఎల్‌పీజీ4 కోడ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సాబీర్‌పాషా, అడిషనల్ జాయింట్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, యూనియన్ చీఫ్ అడ్వయిజర్ దమ్మాలపాటి శేషయ్య, మల్లికార్జున్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, నాయకులు రామనర్సయ్య, అసిస్టెంట్ మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, నంబూరు శ్రీనివాసరావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, గంగాధర్‌రావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గుండాల: మాట్లాడుతున్న విజయకుమారి



దమ్మపేట: రాచూరుపల్లిలో ర్యాలీ..

గుండాల: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను బాలింతలు, గర్భిణులు తీసుకోవాలని ఆళ్లపల్లి మండలం మర్కోడు ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నడిమిగూడెం, లోద్దిగూడెం పంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాణి, అన్నపూర్ణ, లక్ష్మీనర్సమ్మ, సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం రాచూరుపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలతో పాటుగా పౌష్టికాహర వారోత్సవాలను నిర్వహించారు. సీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్ శ్రీదేవి, కార్యదర్శి రవి, ఏఎస్ఎం సరస్వతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో గల అంగన్‌వాడీ పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కూలీ పనులు నిర్వహిస్తున్న మహిళలకు సీడీపీఓ జయలక్ష్మీ పోషకాహారం ఆవశ్యకతను వివరించారు. సూపర్‌వైజర్ సుశీల, అంగన్‌వాడీ టీచర్ సీహెచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో ఎమ్మెల్యే పాయం గురువారం విస్తృతంగా పర్యటించారు. తుమ్మలచెరువు-వెంకటాపురం కాలనీ, ఆనందాపురం-మల్లెలమడుగు బీటీ రోడ్లకు, రామచంద్రాపురం నుండి ఇరవెండి రోడ్డుపై వంతెన, రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ స్వర్ణలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే.ఖదీర్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు బేతం రామకృష్ణ, ఏనిక రవి, ఐటీడీఏ ఏఈ ప్రసాద్, తహసీల్దార్ స్వర్ణలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, స్వర్ణం బాలనర్సయ్య, తూము పెద వీరరాఘవులు, రాగం మల్లయ్య, కొండల రావు, గాదె కేశవరెడ్డి, అంకుష్ ఆలీ, కాక అశోక్, వీరమాచనేని రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్లు ఆవిష్కరణ...

బూర్గంపాడు: ఏప్రిల్ 4 నుంచి 8 వరకు జరిగేసారపాక పంచాయతీలోని గాంధీనగర్ కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవ ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆలయ పూజారి సాయి సిలివేరు శ్రీనుస్వామి, అజ్మీరా రాంజీ, ముప్ప వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించండి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు చెల్లించాల్సిన ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని గురువారం కార్మికులు ధర్నా చేశారు. ఆస్పత్రిలో పని చేసే కాంట్రాక్ట్ శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ ల్యాబ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపరింటెండెంట్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. సమస్యపై స్పందించిన సూపరింటెండెంట్ రెండు రోజుల్లో వేతనాలను అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. సీఐటీయూ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, శానిటేషన్ వర్కర్స్ రమా, కృష్ణ, కుమారి, రమణ, మమత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

బూర్గంపాడు: ఎండల తీవ్రత నుంచి మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ జమలారెడ్డి సూచించారు. తాళ్లగొమ్మూరులోని పంచాయతీ నర్సరీని గురువారం పరిశీలించారు. ఎంపీఓ సునీల్‌శర్మ, పంచాయతీ కార్యదర్శి మురళి ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

భద్రాచలంటౌన్: పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు జర్నలిజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జర్నలిస్ట్ తోటమల్ల బాలయోగి అన్నారు. ప్రిన్సిపాల్ జాన మిల్టన్, వైస్ ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, రాంబాబు, జాయ్ కిరణ్, వీరన్న, సుధాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

గణితంలో రాణించాలి..

విద్యార్థులు గణితంలో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో పై డే సందర్భంగా గురుకుల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యార్థులు అవగాహన కల్పించారు.

డీఏ విడుదల చేయాలని ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

మణుగూరు రూరల్: పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌పీఈయూ–1535 ఆధ్వర్యంలో గురువారం భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ విద్యుత్ ఉద్యోగులు ప్లకార్డులతో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బీటీపీఎస్ రీజినల్ అధ్యక్షుడు వి.ప్రసాద్ మాట్లాడుతూ... తొమ్మిది నెలలుగా పెండింగ్ డీఏలను యాజమాన్యం చెల్లించకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.వెంకటేశ్వర్లు, ఎస్‌డి.రఫీ, నాయకులు గోపి, శ్రీనివాస్, రవికుమార్, వీరబాబు, చినరాజు, గఫార్ పాల్గొన్నారు.

మొదలైన 'సెంట్రల్' పనులు



కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

ములకలపల్లి: మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు మొదలయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరుకాగా ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా పనులు నిలిచిపోగా ఇటీవల మళ్లీ కదలిక మొదలైంది. ఈ తరుణంలో రోడ్లకిరువైపులా ఆర్అండ్‌బీ శాఖ పరిధిలోకి వచ్చిన నిర్మాణాలను తొలగించాల్సిందిగా ఆశాఖ అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఈ మేరకు గురువారం ప్రధాన సెంటర్లోని దుకాణాలు, ఇళ్ల ఎదుట తాత్కాలికంగా నిర్మించుకున్న అరుగులు, కాంక్రీట్ ప్లాట్‌ఫాంలను జేసీబీ సహాయంతో తొలగించారు. దీంతో స్థానికులు తొలగింపు ప్రక్రియను ఆరంభించారు. ఇప్పటికే గ్రామశివార్లలో కల్వర్టుల నిర్మాణం పూర్తయింది. నాణ్యతాయుతంగా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.